నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784



**ఐపీఎల్‌లో సల్మాన్ టీమ్!** 8లో..

**రిపోర్టర్లు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | బుధవారం | 13- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 72 | పేజీలు : 8 | వెల : 4/-




వరంగల్‌లో నీట మునిగిన కాలనీ

# జలంగాణ
## తడిసిముద్దయిన తెలంగాణ



వరంగల్ అండర్‌బ్రిడ్జి ప్రాంతంలో రోడ్డును ముంచిన వరదనీరు

- రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం
- ఉరుములు, మెరుపులతో వానలు
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
- ప్రయాణాలు వద్దన్న న్న వాతావరణ శాఖ
- సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల
- నీట మునిగిన వరంగల్ జంట నగరాలు
- మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు
- పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు



వరంగల్ రైల్వేస్టేషన్‌లో వర్షపు నీటితో నిండిన ట్రాక్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు,బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం

మిగతా 2వ పేజీలో..



### ప్రభుత్వం అప్రమత్తం
- అధికారులకు 72 గంటల అలర్ట్
- కరెంట్, మంచినీటి సరఫరాపై దృష్టి
- ఉద్యోగులకు 3రోజులు సెలవులు రద్దు
- అధికారుల సమీక్షలో సిఎం ఆదేశం

2లో..

# యువరానర్..
## పలు కేసుల్లో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు


### బీహార్ ఓటర్ల జాబితా సవరణ
- వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం
- ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం

2లో..



### కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు
- వాటికి షెల్టర్లు ఏర్పాటు చేసి, స్టైరిలైజేషన్ చేయాలి
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం
- సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్

3లో..



### శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం
- సుఖ్‌దేవ్ పహిల్వాన్ కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు

4లో..





### మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం
- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు
- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన

4లో..



### తిక్కరేగిందంటే బ్రహ్మోస్‌తో అంతుచూస్తాం
పాక్ ప్రేలాపనలపై మండిపడ్డ మిథున్ బిలావల్ భుట్టో వ్యాఖ్యలపై ఆగ్రహం

3లో..

## రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి
- వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు
- అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సౌకర్యాలు
- అటవీశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్

మిగతా 2వ పేజీలో..

## కేటీఆర్ పరువు దావా!
- కేంద్ర సహాయమంత్రి బండికి లీగల్ నోటీస్
- నిరాధార ఆరోపణలు చేశారంటూ ఆవేదన
- తన ప్రతిష్టకు భంగం కలిగిందంటూ ఆందోళన



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు

మిగతా 2వ పేజీలో..

## రాజగోపాల్ మళ్లీ !
- మంత్రి పదవిపై మరోమారు కోమటిరెడ్డి కస్సుబుస్సు
- ఇద్దరం అన్నదమ్ములం సమర్థులమే అని వ్యాఖ్య
- ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో



**నల్గొండ- నేటి ప్రభాత సూర్య :**
మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి

మిగతా 3వ పేజీలో..

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం
- ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు
- ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**
నెలాఖరులోపు స్వాతంత్ర్య సమర యోధుల పింఛను కేసులను పరిష్కరించాలని అధికారులను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టిసారించి తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కు పైగాప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు.పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి

మిగతా 2వ పేజీలో..



## సభకు షార్ట్ బ్రేక్!
- బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా
- భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
- త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

**కరీంనగర్- నేటి ప్రభాత సూర్య :**
కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే

మిగతా 3వ పేజీలో..





## గోషామహల్ స్టేడియంలో ఆస్పత్రి వద్దు
- ఉస్మానియా హాస్పిటల్ తరలింపుపై వ్యతిరేకత
- నిర్మాణం ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్
- ప్రభుత్వానికి న్యాయస్థానం నోటీసులు

3లో..




## పొద్దుపొద్దున్నే 'ఖజానా'పై దొంగల దాడి!
- చందానగర్‌లో భారీ దోపిడీ
- ఖజానా జ్యువెలర్స్ సిబ్బందిపై కాల్పులు
- బంగారం, వెండి, నగదు అపహరణ
- రంగంలోకి దిగిన పోలీసులు
- ఆగంతకుల కోసం గాలింపు ముమ్మరం





2లో..

### ఆస్తిని రాయించుకుని తల్లిని గెంటేసిన తనయుడు
- ఎయిడ్స్ ఉందని ప్రచారం చేసిన దుర్మార్గుడు
- ఆధార్‌కార్డు, బ్యాంకులో డబ్బు సైతం నొక్కేసిన ఘనులు
- న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన తల్లి



2లో..

### సృష్టి కేసు సిట్‌కు అప్పగింత!
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రోజుకో సంచలనం సృష్టిస్తున్న విచారణ
- లోతైన దర్యాప్తు కోసం సర్కారు తాజా నిర్ణయం
- మరిన్ని కీలక అంశాలు వెలుగుచూసే ఛాన్స్





3లో..

### కోమటిరెడ్డి కాదు.. కోతల రెడ్డి
- వాగుడు తప్ప విషయం తెలియని మంత్రి
- రెండేళ్లయినా ఒక్కగుంత పూడ్చలేని దుస్థితి
- ఎస్ఎల్‌బీసీ పేరిట విదేశాల్లో పార్టీలకు అలవాటు
- మంత్రి కోమటిరెడ్డిపై వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



2లో..

# 'ఖజానా'పై దొంగల దాడి!

- చందానగర్‌లో భారీ దోపిడీ
- ఖజానా జ్యువెలర్స్‌లో కాల్పులు
- బంగారం, వెండి, నగదు అపహరణ
- రంగంలోకి దిగిన పోలీసులు
- ఆగంతకుల కోసం గాలింపు ముమ్మరం




**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బందిని బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌడ్ల కాల్పులు జరిపారు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది.

# ఆస్తిని రాయించుకుని తల్లిని గెంటేసిన తనయుడు

- ఎయిడ్స్ ఉందని ప్రచారం చేసిన దుర్మార్గుడు
- న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన తల్లి



**జోగులాంబ గద్వాల- నేటి ప్రభాత సూర్య :** సమాజంలో రోజురోజుకూదుర్మార్గాలు పెరిగిపోతున్నారు. ఆస్తి కోసం కొందరు దుర్మార్గులు ఎంతకైనా తెగిస్తున్నారు. నవమాసాలు మోసిన కన్న తల్లినే కడతేర్చుతున్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పటికే ఎన్నో జరిగాయి. తాజాగా మరో నీచమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆస్తి మొత్తం రాయించుకున్నాక.. కన్న తల్లికి ఎయిడ్స్ ఉందని కొడుకే పుకార్లు పుట్టించి ఇంట్లో నుంచి గెంటేశాడు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ (80) పేరిట 8 ఎకరాల భూమి ఉంది. జీవిత కాలం దగ్గరుండి మరీ చూసుకుంటానని చిన్న కుమారుడు ఇస్మాయిల్ ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. కసాయి కుమారుడి మాటలు నమ్మిన హుస్సేన్‌బీ తన పేరుపై ఉన్న భూమిని కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను పేరిట రాయించింది. రామాపురం శివారు, జూలకల్ శివారులోని భూమిని శాంతినగర్ తహసీల్దార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. హుస్సేన్‌బీ పేరిట ఉన్న మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను ప్లేట్ మార్చారు. కొడుకు తల్లిని వేధించడం మొదలు పెట్టాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని ఎన్నో మాటలు అన్నాడు. చివరకు తల్లికి ఎయిడ్స్ ఉందని ప్రచారం చేసి ఇంటి నుంచి గెంటేశాడు. దాంతో గ్రామంలో ఆమెకు కనీసం ఎవరూ మంచినీరు కూడా ఇవ్వలేదు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె.మోహన్‌రావు సాయంతో జిల్లా కలెక్టర్, ఎస్పీలను హుస్సేన్‌బీ ఆశ్రయించారు. తన రెండో కుమారుడు, కోడలు నమ్మించి మోసం చేశారని, తన బాగోగులు చూడటం లేదని, మానసికంగా కృంగదీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న తులం బంగారం, బ్యాంక్ ఖాతాలోని డబ్బు తీసుకున్నారని తెలిపారు. గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి.. మళ్లీ తన పేరున భూమి నమోదు చేయాలని కోరారు. తన ఇంటిలో ఎవరూ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హుస్సేన్‌బీ కోరారు. న్యాయం చేస్తామని కలెక్టర్, ఎస్పీలు ఆమెకు హామీ ఇచ్చారు.

# సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

## స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** న్యాయవాదులు గట్టు- వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు- చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# ప్రభుత్వం అప్రమత్తం

- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు. ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

- విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు
- వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం
- ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు. గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది.

# కోమటిరెడ్డి కాదు.. కోతల రెడ్డి

- వాగుడు తప్ప విషయం తెలియని మంత్రి
- రెండేళ్లయినా ఒక్క గుంత పూడ్చలేని దుస్థితి
- ఎస్ఎల్‌బీసీ పేరిట విదేశాల్లో పార్టీలకు అలవాటు
- మంత్రి కోమటిరెడ్డిపై వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మెదడుకు నాలుకకు కనెక్షన్ కట్ అయ్యి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటు- వ్యాఖ్యలు చేశారు. గత రెండు సంవత్సరాలలో ఆర్ అండ్ బి మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా ఒక గుంత పూడిచింది లేదు, ఒక్క ఇటుక పెర్చింది లేదని విమర్శించారు. ఉట్టి మాటలు పిచ్చి వాగుడు తప్పిస్తే వెంకట్‌రెడ్డికి విషయంపై అవగాహన లేదని, కోమటిరెడ్డి కోతల రెడ్డిగా మారా డని విమర్శించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విలేఖరులతో ఇష్టాగోష్ఠిలో చేసిన వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. దుబాయ్ పోయి బోటులో షికార్లు చేయడం, ఎస్ఎల్‌బిసి పేరు మీద అమెరికా పోయి పార్టీలు చేసుకోవడం తప్ప వెంకటరెడ్డి ఈ రాకనష్టానికి ఒరగబెట్టింది ఏమి లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎల్‌బిసి కోమటిరెడ్డి తెలివి తక్కువతనం వల్లే కూలిందని, ఇప్పటికీచనిపోయిన వారి శవాలు కూడా బయటకు తీయ లేని అసమర్థుడు అంటూ విమర్శలు చేశారు. ఉప్పల్ - నారపల్లి ఫ్లై ఓవర్ పని కేంద్రం పరిధిలోని అనే జ్ఞానం కూడా వెంకట్‌రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఇప్పటికీ ఉప్పల్ ఫ్లై ఓవర్ పని పూర్తి కాలేదని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు పనులు ఇంకా మొదలు కాలేదన్నారు. ఉత్తర భాగం రీజనల్ రింగ్ రోడ్డు పనులకు సంవత్సరం క్రితం టెండర్లు పిలిచారని, నెల రోజుల్లోనే పనులు మొదలవుతాయన్నారని, అయినా ఇప్పటికీ పనులు మొదలు కాలేదని, దీనికి వెంకట్‌రెడ్డి ఏం సమా ధానం చెబుతారని ప్రశ్నించారు. దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ విషయంలోనైతే ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు.

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

మొదటిపేజీ తరువాయి..

రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సీఎంఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖనుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటుచేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. అటవీశాఖలో అధికారుల కొరతపైనా ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు.

# కేటీఆర్ పరువు దావా!

మొదటిపేజీ తరువాయి..

నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని నోటీసులో పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో పేర్కొన్నారు.

# ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

# జలంగాణ

మొదటిపేజీ తరువాయి..





అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గొల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గొల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

- వాటికి షెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరైజేషన్ చేయాలి
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం
- సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్



న్యూఢిల్లీ– నేటి ప్రభాత సూర్య : దిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజు రోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు. కుక్కల నుంచి ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్థానికంగా షెల్టర్ల ఏర్పాటు, స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల అంశంలో 'సుప్రీం' ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీ నటుడు అడివి శేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో దిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా లేఖ రాసినట్లు– ఆయన వెల్లడించారు. తీర్పుపై ఇప్పటికే పలు జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ సైతం ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. దిల్లీలో 3 లక్షల వీధి కుక్కలున్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు–ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. దిల్లీ వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు–, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. కుక్కలను దూరంగా ఉన్న షెల్టర్లకు తరలించాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది.

# విద్యార్థుల మధ్య గ్యాంగ్ వార్

**కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఎల్బీనగర్‌లో విద్యార్థి గ్రూపుల మధ్య జరిగిన గ్యాంగ్ వార్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లుగా సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. శుక్రవారం ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న విద్యార్థులంతా అవినాష్ కాలేజీ వారుగా తెలుస్తోంది. ఒక గ్యాంగ్‌పై మరో గ్యాంగ్ దాడి చేసుకున్న దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్‌పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. విద్యార్థుల మధ్య వాగ్వాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై కాలేజీ నిర్వాహకులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ నిర్వాహకులు ఏం చేస్తున్నారని పోలీసులు ప్రశ్నించారు. అయితే ఘర్షణలో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. అయితే, కాలేజీ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు చెబుతారని తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే కాలేజీ నిర్వాహకులు ఇలాగేనా ప్రవర్తించేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.


# అనిసెట్టి రజిత మృతికి కెసిఆర్ సంతాపం



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ప్రముఖ కవయిత్రి, అభ్యుదయ స్త్రీవాద రచయిత్రి, తెలంగాణ సాహితీవేత్త అనిశెట్టి రజిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, పీడిత వర్గాల పట్ల సామాజిక బాధ్యతతో కూడిన సాహిత్యాన్ని అందించిన వరంగల్ బిడ్డ అనిశెట్టి రజిత మరణం తెలంగాణకు తీరని లోటన్నారు. తెలంగాణ గొప్ప ప్రజాస్వామిక సాహితీవేత్తను కోల్పోయింద న్నారు. వారి అకాల మరణంతో శోకతప్తులైన బంధు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

**లంచం తీసుకుంటుండగా పట్టివేత**



**వికారాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధి కారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా వికారా బాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకు న్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్‌కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

# శంషాబాద్‌లో గంజాయి పట్టివేత

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఖరీదైన గంజాయిని డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికురాలి వద్ద నుంచి రూ.13.3 కోట్లు విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహిళను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. గత నెల 30న కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.40 కోట హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

# రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్



- బిసి రిజర్వేషన్లతో పాటు స్థానిక ఎన్నికలు..
- గెలుపు కోసం బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాలు

**నేటి ప్రభాత సూర్య- తెలంగాణ ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యేల వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం ఖాయం.

# తిక్కరేగిందంటే బ్రహ్మోస్‌తో అంతుచూస్తాం

- పాక్ ప్రేలాపనలపై మండిపడ్డ మిథున్
- బిలావల్ భుట్టో వ్యాఖ్యలపై ఆగ్రహం




**కోల్‌కతా- నేటి ప్రభాత సూర్య :**

భారత్‌తో యుద్ధం రావొచ్చంటూ పిచ్చి ప్రేలాపనలు చేసిన పాక్ నేత బిలావల్ భుట్టోపై బీజేపీ నేత మిథున్ చక్రవర్తి మండిపడ్డారు. తిక్కరేగిందంటే మిసైళ్ల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. ఇలాంటి వ్యాఖ్యలకు మాకు తిక్క రేగిందంటే వరుస పెట్టి బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగిస్తామని అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత డ్యాములు కూల్చేస్తామంటూ పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై కూడా మిథున్ చక్రవర్తి తనదైన శైలిలో ఘాటు– వ్యాఖ్యలు చేశారు. '140 కోట్ల మంది మూత్ర విసర్జన కోసం డ్యామ్ కట్టే ఆలోచనలో ఉన్నాము. ఆ తరువాత డ్యామ్ గేట్లు– తెరిస్తే భారీ సునామీ వస్తుంది. ఇదంతా బిలావల్‌ను ఉద్దేశించి అన్నాను. పాక్ ప్రజలపై నాకు ఎలాంటి కోపం లేదు' అని మిథున్ చెప్పారు. అమెరికా మద్దతు లభించడమో మరొకటో తెలీదు కానీ గత కొద్ది రోజులుగా పాక్ నేతలు మళ్లీ పిచ్చి ప్రేలాపనలు మొదలెట్టారు. అమెరికా వేదికగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ అణు హెచ్చరికలు చేశారు. తమ దేశ ఉనికికి ముప్పు వచ్చిన పక్షంలో తమతో పాటు– సగం ప్రపంచం అంతమైపోతుందంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. ఈ క్రమంలో పీపీపీ పార్టీ నేత బిలావల్ భుట్టో కూడా రెచ్చిపోయారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధం మినహా మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితి భారత్ కల్పిస్తోందంటూ అన్యాయంగా బెదిరింపులకు దిగారు. పాక్‌తో ఘర్షణల్లో ఓటమి కారణంగానే భారత్ సింధు నదులపై డ్యామ్‌ల నిర్మాణానికి నడుం కట్టిందని అన్నారు. పహల్గాం దాడి తరువాత భారత్ పాక్‌కు బుద్ధి చెప్పేందుకు బహుళ అంచెల వ్యూహం ప్రయోగించింది. అటు– ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలను మట్టి కరిపించడంతో పాటు సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని కూడా నిలుపుదల చేసింది. ఇరు దేశాల మధ్య స్నేహసంబంధాల ఆధారంగా ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని అప్పట్లో భారత్ పేర్కొంది. తమపై పాక్ అకారణంగా విషం చిమ్ముతున్న నేపథ్యంలో ఒప్పందాన్ని కొనసాగించలేమని స్పష్టం చేసింది. ఈ క్రమంలో పాక్ నేతల తీరుపై మిథున్ చక్రవర్తి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



# సభకు షార్ట్ బ్రేక్!

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభ ను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుంద పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి ప్రకటిస్తామని గంగుల పేర్కొన్నారు.

# గోషామహల్ స్టేడియంలో ఆస్పత్రి వద్దు

- ఉస్మానియా హాస్పిటల్ తరలింపుపై వ్యతిరేకత
- నిర్మాణం ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్
- ప్రభుత్వానికి న్యాయస్థానం నోటీసులు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆట స్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరగతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**




సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడిం చారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారనిడీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్.

# రాజగోపాల్ మళ్లీ !

మొదటిపేజీ తరువాయి..

కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా ఎవరడ్డుకుంటున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తానని రెండోసారి హామీ ఇచ్చారని.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో తాము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని గుర్తులేదా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కొంతమంది నేతల పరిస్థితి ఉందని విమర్శించారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు.. ఇచ్చినప్పుడు ఇవ్వండి. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అని అన్నారు.

# సంపాదకీయం

## పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క!

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ది రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా దగ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చిన విషయం మర్చిపోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తున్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి.

ఇకపోతే స్వాతంత్య్ర వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాతంత్య్ర ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమన కాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదికన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ, జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామన్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ, నెహ్రూలు పట్టించుకోలేక పోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది.

పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా.. స్వాతంత్య్రంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యాకాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్య్ర ఉత్సవాలు జరుపుకోబోతున్న వేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి.

మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్ధ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్య్ర చరిత్రలో మిగిలిన విషాదం. భారత జాతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది.

మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్య్ర ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్య్ర ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది.

అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ది చెప్పాల్సిందే.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ - నేటి ప్రభాత సూర్య :** దేశంలో పసిడి మంగళవారం స్వల్పంగా తగ్గాయి. పెరిగినప్పుడు వేలల్లో పెంచుతున్న వారు తగ్గించేప్పుడు వందల్లో మమ అనిపిస్తున్నారు. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 760 తగ్గి రూ. 1,02,420కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,890 వద్ద నిలిచింది.వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉండి, ఢిల్లీలో కిలో వెండి రూ.1,16,900 స్థాయిలో ఉంది.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో మార్పులు ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ.93,740, వెండి(1కిలో) రూ. 1,26,900గా నమోదైంది.



# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

## నాటి పాలకుల దృష్టి లోపం.. సమర్ధ నాయకత్వ లోపంతో సమస్యలు

న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య : బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాలను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్య్ర చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్ధులుగా మారారు.

# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం




- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు
- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన

**నేటి ప్రభాత సూర్య, ఇంటర్‌నెట్ డెస్క్:** నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలుపాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీ మంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్దానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధిచెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది.దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు.ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతా రహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్‌చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈవ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ తెలిపింది.తాజా బిలావల్ వ్యాఖ్యలు కూడా రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

## 150 ఏళ్ల మర్రిచెట్టు నేలమట్టం

**వికారాబాద్- నేటి ప్రభాత సూర్య :** సుమారు నూటయాబై ఏళ్ల నాటి పురాతన భారీ మర్రిచెట్టు-నేలమట్టమైంది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కోడంగల్ చౌరస్తా సమీపంలో బాలు టిఫిన్ సెంటర్ వద్ద ఈ వృక్షం నెలకు కూకటీ-వేళ్లతో పెకులించి కింద పడింది. గత రెండు రోజులుగా కురుసిన భారీ వర్షాలకు ఈ మర్రి చెట్టు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వేర్లతో పూర్తిగా పడిపోయిన మర్రి వృక్షాని పరిశీలించారు. ప్రతి రోజు ఈ చెట్టు- కింద బాలు అనే వ్యక్తి టిఫీన్ సెంటర్ నడిపేవాడు. అయితే ఈ రోజు ఉదయం భారీగా వర్షం పడటంతో టిఫీన్ సెంటర్ బంద్ చేశాడు. దీంతో ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు. షాద్‌నగర్ నుంచి పరిగికి వచ్చే రహాదారిలో ఈ చెట్టు- పడిపోవడంతో ప్రయాణికులకు ఏలాంటి ప్రమాదాలు జరగలేవు. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అటు- ఆటూ రెండు స్థంబాలు విరిగి నెలకు వంగిపోయాయి. వెంటనే మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో చెట్టు-ను కొంత సమయం తీసుకుని రంపలతో కట్ చేసి చెట్టు-ను రోడ్డుపై నుంచి తొలగించారు. విద్యుత్ శాఖ అధికారులు దగ్గరుండి వెంటనే స్థంబాలను వైర్లను సరి చేశారు. కొంత రాకపోకలకు అంతరాయం ఎర్పడ్డ తర్వాత ప్రయాణికులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



## చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**కామారెడ్డి :** స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకొంది. మండలంలోని తిమ్మకు పల్లికి చెందిన కవలలు రామ్, లక్ష్మణ్(13) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి.

## శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం
- సుఖ్‌దేవ్ పహిల్వాన్ కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

నిర్ణీత శిక్ష పూర్తి చేసుకొని మరే ఇతర కేసులో దోషిగా లేదా నిందితులుగాలేని ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీం ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై ఆందోళన సుప్రీం కోర్టు వ్యక్తం చేసింది.. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 2002లో దిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ శిక్షాకాలం పూర్తయినందున అతడిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది.



ఈ సందర్భంగా పహిల్వాన్‌ను ఇంకా జైల్లోనే ఉంచడంపై ప్రశ్నించిన ధర్మాసనం.. ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తయిన దోషులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గడువుకు మించి ఇంకా ఎవరైనా దోషులు లేదా నిందితులు జైల్లోనే ఉన్నారా? అనే విషయాన్ని తెలుసుకోవాలని, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. దిల్లీలో 2002లో చోటుచేసుకున్న ఓ పరువుహత్య అప్పట్లో సంచలనం రేపింది. నితీశ్ కటారాను పెళ్లి మండపం నుంచే కిడ్నాప్ చేసిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ బృందం అతడిని హత్య చేశారు. ఈ కేసులో సుఖ్‌దేవ్‌కు జీవితఖైదు పడింది. 2015లో ఈ కేసును విచారించిన దిల్లీ హైకోర్టు.. శిక్ష తగ్గింపు లేకుండా 20 ఏళ్లపాటు- జైల్లోనే ఉండాలని ఆదేశించింది. ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ సుఖ్‌దేవ్ సుప్రీంను ఆశ్రయించాడు. విచారించిన సుప్రీం ధర్మాసనం సుఖ్‌దేవ్ పహిల్వాన్ అలియాస్ సుఖ్‌దేవ్ యాదవ్‌ను విడుదల చేయాలని జులై 29నే అదేశించింది. అయితే, అతడి ప్రవర్తనను విశ్లేషించిన శిక్షా సమీక్ష బోర్డు విడుదల చేసేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై సర్వోన్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. 20ఏళ్ల పూర్తయినందున పహిల్వాన్ విడుదల సాధ్యం కాదని, శిక్ష తగ్గించాలన్న అభ్యర్థనను ప్రభుత్వం అనుమతించినప్పుడే జైలు నుంచి బయటకు రాగలడని దిల్లీ ప్రభుత్వం చేసిన వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది.

## బెల్లంపల్లిలో పోలీసులు నాకాబందీ

### స్వాతంత్య్ర దినోత్సవం భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం



**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాత సూర్య, బెల్లంపల్లి, ఆగస్టు 12:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో భద్రతా చర్యలను బలోపేతం చేస్తూ బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీసులు మంగళవారం విస్తృత నాకాబందీ నిర్వహించారు. కాంటా చౌరస్తా, పాత బస్టాండ్, కన్నాల బస్తీ వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి వాహనాలు, ప్రయాణికుల పత్రాలు పరిశీలించారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పౌరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా ముగిసేలా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. నాకాబందీ సమయంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి అవసరమైనప్పుడు మరింత దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు భద్రతా చర్యలకు సహకరించి పత్రాలు, గుర్తింపు కార్డులు వెంట ఉంచుకోవాలని, చట్టాన్ని గౌరవించాలని ఎస్‌హెచ్‌ఓ విజ్ఞప్తి చేశారు.

## ఏసీబీ వలలో ఎల్‌డీసీ అధికారి.. మంచిర్యాలలో కలకలం



**మంచిర్యాల, నేటి ప్రభాత సూర్య, ఆగస్టు 12 :** మంచిర్యాల జిల్లాలో అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) అధికారులు మంగళవారం మరో లంచకేసును బట్టబయలు చేశారు. కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డీసీ)గా పనిచేస్తున్న గడియారం శ్రీనివాస్‌ను, లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ సమాచారం ప్రకారం, ఉద్యోగ విరమణ పొందిన మాజీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ (సిహెచ్) తోట వెంకటేశ్వర్లు వద్ద నుండి రూ.6,000 లంచం తీసుకుంటుండగా శ్రీనివాస్‌ను మంచిర్యాలలో ముట్టడించి అరెస్టు చేశారు. పదవీ విరమణ అనంతరం పెన్షన్, సేవా ప్రయోజనాల సంబంధిత పత్రాల పరిష్కారం కోసం ఈ లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అక్రమ ధన స్వీకరణపై ఏసీబీ కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ సంఘటన పట్టణంలో కలకలం రేపింది. ప్రభుత్వ ఉద్యోగుల్లో అవినీతి వ్యాప్తి పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇటువంటి సంఘటనలు మరోసారి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షునికి తాపీ సంఘం ఆహ్వానం

**మంచిర్యాల జిల్లా.ఆగస్టు 12 (నేటి ప్రభాత సూర్య):**



మందమర్రి పట్టణంలోని మారుతి నగర్‌లో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అఖిలభారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, తాపీ సంఘం గౌరవ అధ్యక్షుడు బండి సదానందం యాదవ్‌ను మంగళవారం తాపీ సంఘం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. తాపీ సంఘం మండల అధ్యక్షుడు దుర్గయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో సంఘం కార్యకలాపాలు, అభివృద్ధి చర్యలు, సభ్యుల సమస్యలపై చర్చ జరిగింది. అనంతరం, రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా, మండల కేంద్రంలో నిర్వహించనున్న జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బండి సదానందం యాదవ్ రావాల్సిందిగా కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, "స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమైన రోజు. మీ ఆహ్వానం నాకు గౌరవంగా భావిస్తున్నాను. తప్పకుండా హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటాను" అని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాపీ సంఘం పదాధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో సింగరేణి డెస్క్, నూతన ఏసీ బ్లాక్ ప్రారంభం




**మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాత సూర్య. ఆగస్టు 12:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో గల అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆసుపత్రిలో సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక డెస్క్ ను సింగరేణి సి%డ%ఎండీ ఎన్.బలరామ్, అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం కొత్తగా నిర్మించిన ఏసీ ఆసుపత్రి విభాగాన్ని ప్రారంభించారు. సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఏదైనా అనారోగ్య సమస్యతో ఈ ఆసుపత్రిని సందర్శించినప్పుడు వెనువెంటనే పేరు నమోదు చేసుకొని సంబంధిత వైద్య నిపుణుల వద్దకు వైద్య సేవల కోసం పంపించడానికి, ఈ ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేశామనీ, దీనివల్ల ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సత్వరమే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ఆసుపత్రి యాజమాన్యం వివరించారు. సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడంపై సంస్థ ఛైర్మన్ సంతోషం ప్రకటించారు. ఇక్కడికి రిఫర్ చేయబడిన ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్ డా. మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ రెడ్డి, సింగరేణి డిప్యూటీ సీఎంఓ కె.బాలకోటయ్య, అపోలో ఆసుపత్రి అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా%శ్రీశ్రీ%అబ్దుల్ వేజ్ పాల్గొన్నారు.

## వ్యాను బోల్తా .. డ్రైవర్ ప్రాణాపాయం తప్పి క్షేమం



**మంచిర్యాల జిల్లా:నేటి ప్రభాత సూర్య .ఆగష్టు 12:** బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం క్షణాల్లో పెద్ద విషాదంగా మారే పరిస్థితి తలెత్తింది. తెల్లవారుజామున జాతీయ రహదారి-162పై సబ్‌స్టేషన్ పరిధిలో ఒక భారీ వ్యాను అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఢీ కొట్టిన ప్రభావంతో వ్యాను రహదారిపై తల కిందులుగా మారింది.ప్రమాదం జరిగిన సమయానికి వాహనంలో డ్రైవర్ మాత్రమే ఉండగా, అతను అదృష్టవశాత్తు పెద్దగా గాయపడకుండా బయట పడ్డాడు. వాహనం బోల్తా పడిన దృశ్యం చూసిన పరిసర ప్రాంతీయులు, ప్రయాణికులు వెంటనే అక్కడకు చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు.
ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే, వాహనం వేగం ఎక్కువగా ఉండటం, రహదారిపై తేమ ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సింగరేణి అధికారుల వేతనాల పిఆర్‌పి చెల్లింపులో జాప్యం



### అధికారుల నిరసన

**మందమర్రి,నేటి ప్రభాత సూర్య.ఆగస్టు 12:** సింగరేణి అధికారుల వేతనాల్లో భాగమైన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ ( పి ఆర్ పి ) చెల్లింపులో జరుగుతున్న అసాధారణ జాప్యంపై అధికారుల ఆగ్రహం వ్యక్తమవుతోంది. అదేవిధంగా, అధికారులకు ఫ్రీ ఎలక్ట్రిసిటీ చార్జీలు, ఐఐటీ/ఐఐమ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సదుపాయాలు తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పదోన్నతులు మరియు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారంలో జరుగుతున్న ఆలస్యానికి నిరసనగా, సింగరేణి అధికారుల సంఘం పిలుపు మేరకు మంగళవారం మందమర్రి ఏరియా పరిధిలోని అన్ని అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు, మరియు అన్ని విభాగాలలో అధికారులు బ్లాక్ బ్యాడ్జ్‌లు ధరించి విధులు నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వేతనాల పిఆర్ పి చెల్లింపు, ప్రమోషన్లు, ఇతర సదుపాయాల అమలు వాయిదా పడుతూ వస్తోంది. ఉద్యోగుల ఆత్మవిశ్వాసం దెబ్బతినకుండా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

## చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో ఇద్దరి అరెస్ట్

### - పోలీసుల కఠిన హెచ్చరిక



**మంచిర్యాల .నేటి ప్రభాత సూర్య,మందమర్రి,ఆగస్టు 12 :** చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌ల ద్వారా షేర్ చేసిన ఘటనలో మందమర్రి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది. జాతీయ స్థాయి బాలల రక్షణ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ ( ఎన్ సి ఎం ఈ సి ) అందించిన సమాచారం మేరకు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది. కేసు స్వీకరించిన ఎస్సై రాజశేఖర్ సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు చేయగా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సిఐ శశిధర్ రెడ్డి, "చాలామంది నాలుగు గోడల మధ్య కూర్చుని తమ మొబైల్స్‌లో చిన్నారుల అశ్లీల వీడియోలు, ఫోటోలు చూసినా, లేదా ఇతరులకు పంపినా ఎవరికీ తెలియదని భావిస్తున్నారు. కానీ ఈ భ్రమలో నేరం చేస్తున్నారు. తెలిసి చేసినా, తెలియక చేసినా, చట్టం దృష్టిలో ఇది తీవ్రమైన నేరం" అని హెచ్చరించారు.ఇంటర్నెట్‌లో చిన్నారుల అశ్లీలతను వెతకడం, డౌన్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం లేదా ప్రచారం చేయడం వంటి చర్యలు పాక్సో చట్టం మరియు ఐటీ యాక్ట్ ప్రకారం గంభీరమైన నేరాలుగా పరిగణించబడతాయని ఆయన గుర్తు చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని సైబర్ పెట్రోలింగ్ ద్వారా గుర్తించి, చట్టపరమైన కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు. సమాజంలో చిన్నారుల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, సోషల్ మీడియాలో జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అశ్లీల కంటెంట్‌కు పూర్తిగా దూరంగా ఉండి, బాలల భద్రతకు సహకరించాలంటూ పోలీసులు పిలుపునిచ్చారు.

## చెడిపోయిన చికెన్ విక్రయం కలకలం

- ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘన
- యజమానిపై చర్యలు తప్పవని అధికారులు





**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య, ఆగష్టు 12:** మందమర్రి పట్టణంలోని కనకదుర్గ వైన్స్ పక్కనున్న ఒక సిట్టింగ్ షాప్‌లో మురిగిపోయిన చికెన్‌ను రోస్ట్ చేసి విక్రయిస్తున్న ఘటన వెలుగులోకి రావడంతో స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. ఆదివారం రాత్రి మద్యం సేవించేందుకు వచ్చిన పలువురు కస్టమర్లు రోస్ట్ ముక్కల్లో దుర్వాసనతో పాటు రంగు మారిన మాంసాన్ని గమనించారు. ఆహారంలో చెడు వాసన రావడంతో అనుమానం వ్యక్తం చేసిన వారు వెంటనే ఈ విషయాన్ని మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు.సమాచారం అందుకున్న మందమర్రి మున్సిపల్ సిబ్బంది అక్కడికి చేరుకొని షాప్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన చెడిపోయిన చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించినందుకు యజమానిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. చెడిపోయిన మాంసాన్ని వినియోగదారులకు అందించడం వారి ఆరోగ్యానికి తీవ్ర ముప్పని వైద్య నిపుణులు హెచ్చరించారు. ఇలాంటి మాంసం తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, జీర్ణ సంబంధ సమస్యలు, ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ముందని వారు అన్నారు.స్థానికులు మాట్లాడుతూ "మద్యం సిట్టింగ్ షాప్‌లలో ఇలాంటి నాణ్యత లేని, చెడిపోయిన ఆహార పదార్థాలను విక్రయించడం కస్టమర్ల ప్రాణాలకు ముప్పు. ఇలాంటి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఫుడ్ సేఫ్టీ విభాగం కూడా ఈ ఘటనపై దృష్టి సారించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా తరచూ తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం .. ముగ్గురి అరెస్ట్



**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాత సూర్య .తాండూర్, ఆగస్టు 12 :** తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గుట్కా పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు ప్రకారం, సోమవారం రేపల్లెవాడ సమీపంలో రొటీన్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక మారుతి వ్యాన్‌ను అనుమానం రావడంతో ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో ఆ వ్యాన్‌లో సుమారు రూ. 40 వేల విలువైన నిషేధిత గుట్కా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్యాకెట్లు రాష్ట్రంలో నిషేధం అమల్లో ఉన్నప్పటికీ, అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యాన్‌లో ఉన్న అదిలాబాద్‌కు చెందిన అదిల్, ఫయాజ్, రాజు అనే ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ఈ కేసు సంబంధిత అన్ని సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని, అరెస్టయిన ముగ్గురిని ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు. నిషేధిత గుట్కా రవాణా, విక్రయంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్‌లో వైభవంగా గణేష్ ఆలయ 8వ వార్షికోత్సవం



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య, ఆగస్టు 12:** రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో గల గణేష్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్ఠాపన జరిగి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ ఉత్సవానికి ఆసుపత్రి సిబ్బంది, యూనియన్ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఉత్సవాల్లో భాగంగా ఉదయం సంకటహర చతుర్దశి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఐదు జంటలు సమిష్టిగా హోమాలు చేసి స్వామివారిని ఆరాధించారు. మంత్రోచ్చారణలు, వేదపారాయణల మధ్య ఆలయ ఆవరణ భక్తిరసపరిణామంతో మార్మోగింది. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, మహా అన్నదాన కార్యక్రమం భక్తుల ఉత్సాహాన్ని మరింత పెంచింది. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా, అందరు కలసి నిర్వహించుకోవడం విశేషం. హాస్పిటల్ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, భక్తులు సమన్వయంతో చేపట్టిన ఈ ఉత్సవం స్థానికుల మన్ననలు పొందింది.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య, ఆగస్టు 12:** దండేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి, పాఠశాల సిబ్బంది, ఆరోగ్య విభాగ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, "పిల్లలలో నులిపురుగుల సమస్యను నివారించడమే కాకుండా, శారీరక ఎదుగుదల మరియు చదువులో ఏకాగ్రత పెరగడానికి కూడా ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయి" అని తెలిపారు. ఒక సంవత్సరం నుండి పంతొమ్మిది సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికీ ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఆయన మరింతగా మాట్లాడుతూ, నులిపురుగులు జీర్ణాశయంలో నివసించి పోషకాలను హరించడం వల్ల పిల్లల శరీర బరువు తగ్గిపోవడం, రక్తహీనత, అలసట, చదువులో వెనుకబడటం వంటి సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు. అలాంటి సమస్యలను నివారించడానికి ఆరోగ్య శాఖ ప్రతి సంవత్సరం ఈ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అధికారులు పిల్లలు మాత్రలు వేసుకోవడమే కాకుండా శుభ్రత అలవాట్లు పాటించాల్సిన అవసరాన్ని కూడా గుర్తుచేశారు.

# వీధి కుక్కల దాడి - ప్రజల్లో భయం అధికారులు మౌనం





**షాబాద్: నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12)**

సర్దార్ నగర్ ప్రాంతంలో ఈరోజు చోటు చేసుకున్న వీధి కుక్కల దాడి స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. ఒకేరోజు ఐదుగురు వ్యక్తులను తుపాకుల సత్తయ్య, మూషని సత్తయ్య, మేదరి కృష్ణయ్య మరియు సంతలో ముగ్గురికి కుక్కలు కరిచిన ఈ ఘటన బాధాకరంగా మారింది గాయపడిన వారిని స్థానికులు వెంటనే షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారికి ఆంటీ రేబిస్ టీకాలను అందించారు. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పిల్లలకు స్కూల్ కి పంపడానికి భయపడుతున్నాం, పిల్లలు, పెద్దలు వృద్దులు బయట తిరగాలంటే భయపడుతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే వీధి కుక్కలను నియంత్రించే చర్యలు చేపట్టాలని లేకుంటే రహదారులపై ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# విజ్ఞాన్ హై స్కూల్‌లో ఓటు హక్కు పై అవగాహన



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాతసూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 12)**

ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం ఓటు హక్కు అని విజ్ఞాన హై స్కూల్ ప్రిన్సిపల్ రాణి తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ఏ విధంగా వాడుకోవాలి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యాన్ని రక్షించే హక్కు ఒకఓటుకే ఉందనే విషయాన్ని తెలిపారు. విద్యార్థులలో ఓటు పై అవగాహన కల్పిస్తూ ఓటు అనే ఆయుధం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఓటు వల్లనే భారత రాజకీయాలను శాసించే అవకాశాలు కల్పించేది ఓటు అందుకే ఓటు అనేటువంటి ప్రధానమైనటువంటి ఆయుధాన్ని సమన్వయంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలిపారు. విజ్ఞాన్ హై స్కూల్లో ఓటింగ్ తో ఏ విధంగా నాయకుడిని ఎన్నుకుంటాము అనే విషయాన్ని క్లుప్తంగా విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భ్రమరాంబ రాజశేఖర్, శేఖర్, లింగస్వామి, ఊహ, తేజస్విని, జ్యోతి, మమత, ఫాతిమా, అనూష, రజిత, సుమలత, శాలిని విద్యార్థులు పాల్గొన్నారు.


# హలో ముదిరాజ్ .. ముదిరాజ్ ఆత్మగౌరవ పోరాట సమితి కొత్త కార్యవర్గం ఎన్నిక



**షాద్‌నగర్, ఆగస్టు 12 (నేటి ప్రభాత సూర్య జోన్):**

ఔటర్ రింగ్ రోడ్, కొంపల్లి రోడ్, హైదరాబాద్‌లో హలో ముదిరాజ్ - ముదిరాజ్ ఆత్మగౌరవ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో షాద్‌నగర్ నుంచి ముదిరాజు సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, ముఖ్య అతిథి నీలం మధు ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధికార ప్రతినిధి: శ్రీధర్ వర్మ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు: జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, గౌరవ లీగల్ అడ్వైజర్ గడ్డమీది రమేష్, ఎంఎన్ఆర్ యువసేన అధ్యక్షుడుగా ప్రదీప్ కుమార్, షాద్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గా మంగ అశోక్, కార్యవర్గ సభ్యులు కే. వేణుగోపాల్, కొడిచెర్ల యాదయ్య, భరత్, శ్రీశైలం, శ్రీనివాస్ మూర్తి, కొండ యాదయ్య, కోశాధికారి: కొండే యాదయ్య, ముదిరాజ్ సమాజ అభివృద్ధి, హక్కుల సాధన దిశగా కొత్త నాయకత్వం కృషి చేస్తుందని నాయకులు తెలి పారు. రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్ మాట్లాడుతూ "ఎన్నో సంవత్సరాలుగా ముదిరాజ్ సంఘ నాయకులు రాజకీయంగా ఎదగడం, సంఘ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆ ప్రయత్నాల్లో భాగస్వామిగా, ఈ పదవికి ఎన్నుకున్నందుకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు.

# సాజిదా బేగం మృతి పట్ల సంతాపం: ఆర్థిక సాయం



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 12):**

కేశంపేట మండలం పరిధిలో ని లేమామీడి గ్రామానికి చెందిన ఎం.డి. సాజిదా బేగం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గోగు వెంకట్ నారా యణరెడ్డి, గోగు శశి వర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి పల్లె నర్సింగరావు, కేశంపేట్ మాజీ జెడ్పి టిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, గోగు జగత్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ తదితరులు ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, సాజిదా బేగం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, అవసరమైన అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఈ సమ యంలో, గ్రామస్థులు మరియు నాయకులు అందరూ సహాయ సహకారాలు అందించాలి అని పేర్కొన్నారు.

# మాల్‌లో నూతనంగా డిసిసిబి బ్యాంక్ ప్రారంభం

- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే రంగారెడ్డి
- రైతుల అభివృద్ధి కోసం కృషి
- డి సి సి బి జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య



**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12):**

సహకార సంఘాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో మాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన డి సి సి బి బ్యాంకును ఎమ్మెల్యే రంగారెడ్డి, డి సి సి బి జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతీ రైతు సొసైటీలో చేరి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా ఎదగాలని కోరారు. 85 లక్షల నిధుల తో 700 గజాల స్థలం లో సొసైటీ భవనాన్ని నిర్మించారు. యాచారం సహకార సంఘం



బ్యాంకు నుండి 10 గ్రామాలను మాల్ సొసైటీలో చేర్చారు. అవి మాల్, నల్లవెల్లి, కిషన్ పల్లి, మంతన్ గౌడ్ ,సుల్తాన్పూర్, మంతన్ గౌరెల్లి, చింతపట్ల, కొత్తపల్లి, తక్కల్లపల్లి, తమ్మలోని గుడా గ్రామాలను చేర్చారు. రైతులకు కాఫీ లోన్లు, ఎల్టి లోన్లు, గోల్డ్ లోన్, హౌసింగ్ లోన్, ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు నిబంధనల మేరకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కా రింగు యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, ప్రభాకర్ రెడ్డి జనరల్ మేనేజర్, డీజీఎం నాగాంజలి, డీజీఎం సతీష్ రెడ్డి, డి రమాదేవి ఏజీఎం, కే రజిని ఏజీఎం, శైలజ ఏజీఎం, అస్మశేక్ ఏజీఎం, డి శ్రీనివాస్ ఏటీఎం, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిలకంటి శేఖర్ రెడ్డి, ఈసీ శేఖర్ మామ, అమృత సాగర్, వరికుప్పల తిరుమలేష్, వరికుప్పల సుధాకర్, మాజీ సర్పంచ్ కవిత, గ్రామ సెక్రెటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గురు నానక్ విద్యాసంస్థలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన



**ఇబ్రహీంపట్నం -నేటిప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 12)**

గురునానక్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈరోజు యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇబ్రాహింపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ శ్రీ ఎం. మహేందర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. సబ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ రామకృష్ణ గారు కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించారు.

పోలీస్ అధికారులు మాట్లాడుతూ ర్యాగింగ్ దుష్ప్రభావాలు, నిబంధనలు, దానికి వ్యతిరేకంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ర్యాగింగ్ ముప్పును అర్థం చేసుకుని, ఒక స్నేహపూర్వక, సురక్షిత విద్యా వాతావరణాన్ని



సృష్టించుకునేందుకు అనుకూలంగా వ్యవహరించాలని వారు విద్యార్థులకు సూచించారు.

విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ కులపతి గగన్ దీప్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్, గురు నానక్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ హెచ్ ఎస్ సైని కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమంలో డాక్టర్ పార్థసారధి (జాయింట్ డైరెక్టర్), డాక్టర్ కె వెంకట రావు, ప్రిన్సిపాల్కే, డాక్టర్దా కేదార్నాథ్ (అసిస్టెంట్ డైరెక్టర్), డాక్టర్ అంజయ్య మరియు ఇతర విభాగ అధిపతులు పాల్గొని విద్యార్థుల్లో ర్యాగింగ్ పట్ల అవగాహన, దాని దుష్ప్రభావాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, సమాజంలో సానుకూల మార్పుకు దారి తీసే విధంగా విద్యా వాతావరణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థులు తమతో చేయి కలిపి ముందుకు వెళ్ళడానికి మద్దతు అందినట్లు విద్యార్థులకు సూచించారు.


# మాల్‌లో నూతనంగా డిసిసిబి బ్యాంక్ ప్రారంభం

- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే రంగారెడ్డి
- రైతుల అభివృద్ధి కోసం కృషి
- డి సి సి బి జిల్లా చైర్మన్

కొత్త కురుమ సత్తయ్య





**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12):**

సహకార సంఘాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో మాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన డి సి సి బి బ్యాంకును ఎమ్మెల్యే రంగారెడ్డి, డి సి సి బి జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతీ రైతు సొసైటీలో చేరి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా ఎదగాలని కోరారు.





85 లక్షల నిధుల తో 700 గజాల స్థలం లో సొసైటీ భవనాన్ని నిర్మించారు. యాచారం సహకార సంఘం బ్యాంకు నుండి 10 గ్రామాలను మాల్ సొసైటీలో చేర్చారు. అవి మాల్, నల్లవెల్లి, కిషన్ పల్లి, మంతన్ గౌడ్ ,సుల్తాన్పూర్, మంతన్ గౌరెల్లి, చింతపట్ల, కొత్తపల్లి, తక్కల్లపల్లి, తమ్మలోని గుడా గ్రామాలను చేర్చారు. రైతులకు కాఫీ లోన్లు, ఎల్టి లోన్లు, గోల్డ్ లోన్, హౌసింగ్ లోన్, ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు నిబంధనల మేరకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కా రింగు యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, ప్రభాకర్ రెడ్డి జనరల్ మేనేజర్, డీజీఎం నాగాంజలి, డీజీఎం సతీష్ రెడ్డి, డి రమాదేవి ఏజీఎం, కే రజిని ఏజీఎం, శైలజ ఏజీఎం, అస్మశేక్ ఏజీఎం, డి శ్రీనివాస్ ఏటీఎం, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిలకంటి శేఖర్ రెడ్డి, ఈసీ శేఖర్ మామ, అమృత సాగర్, వరికుప్పల తిరుమలేష్, వరికుప్పల సుధాకర్, మాజీ సర్పంచ్ కవిత, గ్రామ సెక్రెటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.


# "బిసి సేన" అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక



**నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 12):**

సర్దార్ నగర్ "బీసీ" సేన అధ్యక్షుడుగా కాస మోని మల్లేష్ గౌడ్ - ఏకగ్రీవ ఎన్నిక ఈ రోజు సర్దార్ నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర స్థానిక మాజీ సర్పంచ్ మునగపాటి నరసింహులు ఆధ్వర్యంలో కాస మోని మల్లేష్ గౌడ్‌ను "బిసి సేన" అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. బీసీ సేన కన్వీనర్ బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కులు రిజర్వేషన్లు అమలు ఉద్యోగ అవకాశాలు, కల్పనపై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ బీసీ వర్గాల అభివృద్ధి కోసం పోరాడుతాము ప్రజల సమస్యలు పరిష్కారం వైపు తీసుకెళ్తాము అని స్పష్టం చేశారు. జాతీయ బిసి సేన కన్వీనర్ బర్క కృష్ణ యాదవ్, మరియు మండల బీసీ సేన కన్వీనర్ దయాకర్ చారి, మాజీ సర్పంచ్ మునగపాటి నరసింహులు, లిక్కి లింగం ,కౌకుంట్ల లక్ష్మణ్, రఫీక్ , ఉమేశ్ యాదవ్, మొగిలిగిద్ద నరేష్, మ్యాదరి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ దినోత్సవం

## ఎస్.ఆర్. రంగనాథన్‌కు నివాళి




**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 12):**

షాద్‌నగర్ గ్రేడ్-1 గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా భారత గ్రంథాలయ వ్యవస్థాపకుడు, ఆధునిక గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ప్రతిమకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠకులకు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్, నక్కబాలరాజ్, విరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి క్యూసెట్ శ్రీనివాస్, ఆర్గనైజర్ అల్వాల్ దర్శన్ గౌడ్, డైరెక్టర్లు కే. రవి నాయక్, షేక్ ఫయాజ్, ర్యాకల శ్రీకాంత్, శంకర్ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల శ్రీనివాస్ రెడ్డికి మాతృవియోగం

**చింతపల్లి -నేటిప్రభాత సూర్య (ఆగస్టు 12)**



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గువ్వల శ్రీనివాస్ రెడ్డి మాతృ మూర్తి శ్రీమతి గువ్వల యశోదమ్మ మంగళవారం ఉదయం 6 గంటలకు పరమ పదించారు. కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, మిత్రులు శ్రేయోభిలాషులు హాజరై యశోదమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలతో 2 కోట్లు స్వాహా


- మహిళా సంఘాల వివో ల అవినీతి బాగోతం
- బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి
- న్యాయం చేయాలని డ్వాక్రా సంఘాల ఆందోళన
- యాచారం ఎస్‌బిఐ బ్యాంకు ముందర ధర్నా
- రికవరీ చేస్తామని ఇబ్రహీంపట్నం బ్యాంక్ మేనేజర్ హామీ

**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 12):**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, చౌదర్పల్లి గ్రామములో ఫోర్జరీ సంతకాలతో డ్వాక్రా మహిళలను సుమారు 2 కోట్లు కోట్లు స్వాహా చేసినట్లు ఈ సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం అదే గ్రామానికి చెందిన సుమారు 30 గ్రూపుల సభ్యులు యాచారం మండల కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంకు ముందర డ్వాక్రా మహిళలు ఆందోళన చేపట్టారు. శివాని గ్రూపు, శ్రీ గణేష్ గ్రూప్, లీడర్లు, గడల అండాలు, బొగురమ్మ, తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 11 మంది సభ్యులు ఉన్నారు. 15 లక్షలు లోను తీసుకున్నారు. ఒక్కొక్కరికి 1,34 వేలు పంచుకున్నారు,



పది నెలలు 4100 రూ, చొప్పున బ్యాంకులో జమ చేశారు. మధ్యలో 7 లక్షల లోను తీసుకున్నారు. కానీ 20 లక్షలు తీసుకున్నట్లు బ్యాంకులో గ్రూపు సభ్యులందరూ తనిఖీ చేయగా తేలింది. మిగతావి 13 లక్షలు వివో గడల వరలక్ష్మి స్వహా చేసినట్లు గుర్తించారు. వివో వరలక్ష్మి సుమారు 30 గ్రూపులు రాస్తున్నది. ఏ గ్రూపులో చూసిన 10, నుండి 20 లక్షల వరకు ఫోర్జరీ సంతకాలతో బ్యాంకు మేనేజర్, ఏపీఎం సిసి లు కలిసి సుమారు 2 కోట్లు స్వాహా చేసినట్లు డ్వాక్రా సంఘాల గ్రూపుల సభ్యులు తేల్చారు. యాచారం బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి అని డ్వాక్రా సంఘాలు డిమాండ్ చేశారు. సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఉదయము నుండి సాయంత్రం 6




గంటల వరకు బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు. పోలీ సులు బ్యాంకు చుట్టూ బందోబస్తు ఏర్పాటు చేశారు. వివో వరలక్ష్మిని యాచారం పోలీసులు పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇబ్రహీంపట్నం బ్యాంక్ మేనేజర్ ఎవరైనా తప్పు చేస్తే చర్యలు తీసు కుంటామని మహి ళలకు భరోసా ఇచ్చారు. ఎంక్వయిరీ చేసే వరకు బ్యాంకు ముందు ఆందోళన చేస్తామని పట్టుబట్టారు.

ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్, ఏపీఎం, సీసీలపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాఅధ్యక్షుడుపెరుమండ్ల అంజయ్య, అమీర్పేట్ మల్లేష్ డిమాండ్ చేశారు. డ్వాక్రా సంఘం మహిళలకు న్యాయం జరిగేవరకుఅండగాఉంటామనిభరోసా ఇచ్చారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.prabhatasurya.com


## చిత్రియాల అంకాలమ్మతల్లి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలి

జాతర మహోత్సవంలో జాలే నరసింహ్మారెడ్డి





దేవరకొండ- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12)

దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం చిత్రియాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంకాలమ్మతల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకుడు పీసీసీ సభ్యుడు, పిఎసిఎస్ చైర్మన్ జాలె నరసింహ్మారెడ్డి. అనంతరం జాతరను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అంకాలమ్మ తల్లి ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, చిత్రియాల, బుడ్డోనితండ, పెద్దమూల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రావణమాసం అంగారక సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 12):

శ్రావణమాసం అంగారక సంకష్టహర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ, అర్చన, అభిషేకాలు నిర్వహించారు. ముఖ్య అతిథి గా షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నదాత భగవాన్ దాస్, మలగారి సత్యానారాయణ ఆధ్వర్యంలో సేవలందించారు. కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వన్నాడ వెంకటేష్ గౌడ్, మురళీమోహన్ (అప్పి), బీసీ నాయకుడు కత్తి శేకరప్ప దంపతులు, బీఆర్ఎస్ నాయకులు నందకిషోర్, ఏ. అభిలాష్, అంతటి కోటిలింగం గౌడ్, పోలే రాజేశ్వర్, గోపాల్, శ్రీధర్, ఆగిరు కృష్ణయ్య దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు, శేఖర్ రెడ్డి దంపతులు, ఏ. సాగర్ కామాక్షి దంపతులు, మాణిక్ ప్రభు రాధా దేవి దంపతులు, కొత్ర అక్షిత్ దంపతులు, గజవాడ నరసింహులు, ఆర్యవైశ్య మాజీ అధ్యక్షుడు యంసాని శ్రీనివాస్, ఇరువీటి నవీన్, దండు రామ్మోహన్, పి. బుచ్చి రాములు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారులు పండిట్ రాజన్ శాస్త్రి, విష్ణు శాస్త్రి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో అభివృద్ధి శంకుస్థాపన

సాయిబాబా కాలనీలో సిసి రోడ్ల పనులు :ఎమ్మెల్యే

వీర్లపల్లి శంకర్ చొరవ ఫలితం



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 12):

షాద్‌నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు సాయిబాబా కాలనీలో సిసి రోడ్ల పనులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ప్రారంభమయ్యాయి. ఈ పనులను మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మంగశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. కమిటీ సెక్రటరీ శ్రీనివాసులు, క్యాషియర్ శ్రీశైలం, పెద్దలు అమర్నాథ్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, రాయికల్ వెంకటరెడ్డి, ట్రాఫిక్ పోలీసు రవి, నర్సింలు, రాజేష్, నర్సింగ్, యూత్ సభ్యులు అజయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ నిరుపేదలకు రేషన్ కార్డుల పంపిణీ

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ప్రజాపాలనలో ఏ ఒక్కరు బాధపడొద్దు
- గ్రామ సెక్రటరీలు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ప్రజా సమస్యలను గ్రామ సెక్రెటరీ లే పరిష్కరించాలి
- మండల అభివృద్ధిని చేసే బాధ్యత నాది.. ఎమ్మెల్యే
- ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే
- ప్రభుత్వ వైద్యులు విధులు సక్రమంగా నిర్వహించాలి.





యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12):

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన గ్రామీణ ప్రజలకు రేషన్ కార్డుల పంపిణీ ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో యాచారం తాసిల్దార్ అయ్యప్ప అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు, డి సిసి బి జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామ సెక్రెటరీలదే బాధ్యతని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూడాలని కోరారు. ఏ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుంటే గ్రామ సెక్రెటరీ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజా పాలన లో ఏ ఒక్కరు కూడా బాధపడొద్దు అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మండలంలో 5696 రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా 2528 రేషన్ కార్డుల పంపిణీ చేశారు. 2,472 రేషన్ కార్డులో యాడింగ్ చేశారు. మండలం మొత్తం 5 వేల రేషన్ కార్డులు ఉన్నాయి. రిజెక్ట్ అయినవి 44, ఇంకా రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోలేని వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే వేదిక ద్వారా పిలుపునిచ్చారు.

**వైద్యులు విధులు సక్రమంగా నిర్వహించాలి**
**-ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి**
**-మందులు లేకపోతే ప్రభుత్వానికి చెప్పాలి**
**-ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే రంగారెడ్డి యాచారం మండలంలో పర్యటనలు భాగంగా.. యాచారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 50 లక్షల నిధులతో పునర్నిర్మాణ పనులను చేపట్టారు. ఆసుపత్రిని అభివృద్ధి పనులను పరిశీలించగా, వైద్యులను సమయానికి విధులు నిర్వహించకపోవడం వారిని మందలించారు. మెడికల్, ల్యాబ్ టెక్నీషియన్, వైద్య సదుపాయాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులను వెంటనే చేయాలన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో మెడికల్, టెక్నీషియన్ సంబంధించిన పరికరాల గురించి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల కోసం కృషి చేయాలని మంత్రితో సూచించారు. వెంటనే స్పందించారు. మేడిపల్లి, నానక్ నగర్, గ్రామాలలో 8.71 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపనలు చేశారు. మండల అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ యాదవ్, వరికుప్పల సుధాకర్, వరికుప్పల మల్లేష్, మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్, ఉప్పల్ భాస్కర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, అమృత సాగర్, బి అంటే ట్రస్ట్ చైర్మన్ బిల్లా కంటి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో రాధా రాణి, ఎంపీ ఓ శ్రీలత, స్పెషల్ ఆఫీసర్, డిటి కీర్తి సాగర్, ఆర్ ఐ రామకృష్ణ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి గుడిలో హరితహార కార్యక్రమం

మాజీ ఎంపిపి

కొండూరు భవాని పవన్ కుమార్



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(ఆగస్టు 12)

మానవాళి మనుగడకు హరితహారం మొక్కలు ఎంతో సద్వినియోగం అవుతాయని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి గార్డెన్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అనే నినాదంతో మానవాళి మనుగడ కోసం నేటి సమాజంలో ప్రతి ఇంటి ముందు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మొక్కలు నాటుకోవాలని సూచించారు. ప్రతి మానవుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే కాలుష్య నివారణ కోసం, భావితరాల ఆరోగ్య కోసం మొక్కలు నాటవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మానవాళి మనగడకోసం ప్రాణాధారం మొక్కలేనని వారు పేర్కొన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా సామాజిక సేవా దృక్పథంతో మానవాళి మనుగడ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్, ధర్మకర్తలు యాదయ్య, ఆలయ పూజారి వైద్యుల ప్రవీణ్ శర్మ, గొడకొండ్ల మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పిసి మాస మంజుల భాస్కర్, పాలకూర్ల కృష్ణ, ముడిగ మల్లేష్ యాదవ్, వి. శంకర్, మొగుతాల మహేష్, రాజేష్, మహేష్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చామల పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12)



చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల వీటి నగర్ లో నూతన గా ఏర్పాటు చేసిన చామల ఫీల్డింగ్స్ స్టేషన్ (పెట్రోల్ బంకు)ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి డీజిల్, పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి వినియోగదారులకు సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా బంకు యజమానిని ఆయన అభినందించారు. అనంతరం బంక్ యజమానులు ఎమ్మెల్యే బాలు నాయకుని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ టిఎన్ నఫ్సాద్, ఏరియా సేల్స్ మేనేజర్ రాములు గుప్త,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగభూషణం, అంగి రేకుల గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి లు మాస మంజుల భాస్కర్, జటావత్ హరినాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, ముచ్చర్ల యాదగిరి, మద్దెల కృష్ణ గౌడ్, అంగిరేకుల శ్రీకాంత్, మునుకుంట్ల శేఖర్ గౌడ్,అంగిరేకుల గోపాల్, ఎండి జహఅంగీర్ అలీ బేగ్ పాషా, ప్రశాంత్ రెడ్డి, కొప్పుల అశోక్ గౌడ్, బెదరకోట భాస్కర్, ఎస్. శత్రజ్ఞ రాజు, రామిని నగేష్ , కొండల్ యాదవ్,ఎండి మదా ర్, ఈ.మల్లేష్ యాదవ్, తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య మందమర్రి, ఆగస్టు 12:



హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి కూల్చివేత ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పెద్దమ్మ గుడి వద్ద కుంకుమార్చనలు నిర్వహించేందుకు హిందూ సంఘాలు నేడు రాష్ట్ర నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని సమాచారం.ఈ నేపథ్యంలో, ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మందమర్రి మండల కేంద్రంలోని బీజేపీ నాయకులు ౹ మండల అధ్యక్షులు సప్పిడి నరేష్, ఉపాధ్యక్షులు పోతునూరి రాజేందర్, శనిగరపు శ్రీనివాస్ ౹లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.ఇటీవల పెద్దమ్మ గుడి వద్ద జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేతలు చేపట్టడం హిందూ సంఘాల్లో ఆగ్రహాన్ని రగిలించింది. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు మిన్నంటుతున్నాయి. మందమర్రి ప్రాంతంలోనూ ఈ ఆందోళనల ప్రభావం కనిపించడంతో, పోలీసులు భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు.

## విద్యార్థులకు అండ .. ఏఐఎస్ఎఫ్ జెండా

- ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ఎఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివ కుమార్.



దేవరకొండ- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12)

దేవరకొండ పట్టణ కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివ కుమార్, ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని,భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు–పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. ఎంతో మంది రాజకీయ వేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని, 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు కొమ్ము భాను,దాసరి శివ,సైదులు,నారిమల్ల స్టాలిన్, హన్మంత్,వినయ్, మహేష్, కిరణ్, మధు, అనూష, మాదవి అంజలి,బన్నీ,శృతి, శ్రావ్య, అనుష, మల్లేశ్వరి, లక్ష్మి తదితరులు వున్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


## రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య , బెల్లంపల్లి, ఆగస్టు 12:
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భద్రతా చర్యల్లో భాగంగా బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ ప్రాంతంలో జరిగిన ఈ తనిఖీలను టూ టౌన్ ఎస్ఐ చిలుముల కిరణ్ కుమార్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీసు బృందం స్టేషన్ పరిసరాల్లోకి వచ్చే ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్ర వాహనాలను ఆపి పత్రాలు, నంబర్ ప్లేట్లు, వాహన యజమానుల గుర్తింపు వంటి వివరాలను సవివరంగా పరిశీలించింది. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని ప్రశ్నించి వివరాలు సేకరించారు.
ఎస్ఐ చిలుముల కిరణ్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే తమ ప్రాధాన్యమని, ఈ తరహా తనిఖీలు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయని చెప్పారు. పట్టణ ప్రజలు, ప్రయాణికులు పోలీసులకు సహకరించి తనిఖీలను సాఫీగా ముగించేందుకు సహకరించారు. ఈ తనిఖీల వల్ల భద్రతా వాతావరణం నెలకొని, ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఎస్ఐ అభిప్రాయపడ్డారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కసరత్తు

- బ్లాక్ స్పాట్ల పరిశీలన, వాహనదారులకు అవగాహన

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య: తాండూర్, ఆగస్టు 12:
తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు ముమ్మరం చేస్తున్నారు. మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య, ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు దారితీసే కారణాలను సమీక్షించి, అక్కడ అవసరమైన రక్షణ చర్యలు, సైన్‌బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరికా బోర్డుల ఏర్పాటుపై చర్చించారు. అనంతరం జాతీయ రహదారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని వివరించి, హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ధరించడం, వేగ పరిమితులు, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదన్న అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులు రోడ్డు భద్రతపై ప్రత్యేక కసరత్తు కొనసాగిస్తామని, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సిఐ దేవయ్య అన్నారు.

## రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి




రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాతసూర్య ఆగస్టు 12
రాజేందర్ నగర్‌లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా జాతీయ నులిపురుగుల కార్యక్రమం



నేటిప్రభాత సూర్య,
మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలు ఉన్నత పాఠశాలలో కళాశాలలో అంగనవాడి సెంటర్లలో సుండుపల్లి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, రాయవరం ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు జాతీయ నులిపురుగుల అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చారు. దాదాపు మం డలంలోని 10300 మంది పిల్లలకు ఆల్బెండల్ జోల్ మాత్రలు అందించడం జరిగింది. ఈ సం దర్భంగా సుండుపల్లి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ దిలీప్ గుప్తా, డాక్టర్ ఫర్హా ఖానం, రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ నులిపురుగు లేదా "రౌండ్ వరమ్ " అనేది శరీరంలో ఉండి కడుపునొప్పి, వికారం, వాంతులు, విలేచనాలు, ఆకలి లేకుండా చేయడం, బరువు తగ్గించడం, అలసటగా రక్తహీనత ఏర్పడే విధంగా చేస్తుందని అలాగే మల ద్వారం దురదగా ఉండే విధంగా" రౌండ్ వారమ్ " నిలిపురుగు వ్యాధి లక్షణాలని అన్నారు. నులి పురుగుల నుండి రక్షణ పొందాలంటే చేతులను భోజనానికి ముందు కడుక్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సదాశివరెడ్డి, ఫార్మసిస్ట్ నరేష్, వైద్య సిబ్బంది ఎంపీహెచ్వో వీరనారాయణ, సిహెచ్ఓ లక్ష్మీ ప్రసన్న,ఏఎన్ఎం శశికళ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో న్యాయవాదుల ర్యాలీ





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నేటి ప్రభాత సూర్య, ఆగస్టు, 12:
కేంద్రంలో మంగళవారం న్యాయవాదులు భారీ ర్యాలీ నిర్వహించి, జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ)కి మెమో రాండం సమర్పించారు. ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాది పూదరి నరహరి పై హత్యయత్నం చేసిన దుండగులపై వెంటనే హత్యయత్నం కేసు నమోదు చేయాలని, నరహరిపై తప్పుడు ఎస్సీ , ఎస్టీ కేసు నమోదు చేసిన రెబ్బెన ఎస్సైపై వెంటనే విధుల నుండి తొలగింపు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గౌరవ హైకోర్ట్ ఇచ్చిన ఆదేశాలను పట్టించు కోకుండా న్యాయ వాది నరహరి ఇచ్చిన కేసును తీసుకో కుండా, తిరిగి అతనిపైనే తప్పుడు కేసు నమోదు చేయడం అన్యాయం అని న్యాయవాదులు మండిపడ్డారు. తమ డిమాండ్లు నెరవేరనిచో రాష్ట్రవ్యాప్తంగా న్యాయ వాదుల విధులు బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు.
ఈ ర్యాలీలో ఆసిఫాబాద్, సిర్పూర్, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ న్యాయవాదులు ముక్త సురేష్, రజి హైదర్, బోనగిరి సతీష్ బాబు, రాపర్తి రవీందర్, సంగ్రాస్ శ్రీనివాస్ రావ్, నికోడే రవీందర్, శైలజ, బావండ్లపల్లి శ్రీనివాస్, గుండారపు గణపతి, చంద్రకుమార్, రాజీవ్ రెడ్డి, జె. శ్యాంకుమార్, పూదరి నరహరి, విద్యాసాగర్, ఎం. చరణ్ తేజ, లాల్ షా, రోణక్ అగర్వాల్, గంట కళ్యాణ్, ప్రత్యూష, అనిత, గణేష్, ఎల్. నాగేష్, గణపతి, రాజ్‌కుమార్, అరవింద్, ఇగురపు సంజీవ్, బార్ అధ్యక్షులు శివ చందు, శంకర్, నవీన్, మరియు ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కసరత్తు

- బ్లాక్ స్పాట్ల పరిశీలన,
వాహనదారులకు అవగాహన



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య: తాండూర్, :
తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు ముమ్మరం చేస్తున్నారు. మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య, ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను ప్రత్యక్షంగా సందర్శించారు.
ఈ సందర్భంగా ప్రమాదాలకు దారితీసే కారణాలను సమీక్షించి, అక్కడ అవసరమైన రక్షణ చర్యలు, సైన్‌బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరికా బోర్డుల ఏర్పాటుపై చర్చించారు. అనంతరం జాతీయ రహదారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని వివరించి, హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ధరించడం, వేగ పరిమితులు, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదన్న అంశాలపై అవగాహన కల్పించారు.
పోలీసులు రోడ్డు భద్రతపై ప్రత్యేక కసరత్తు కొనసాగి స్తామని, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రజలు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సిఐ దేవయ్య అన్నారు.

## నూతన గోదాములు ప్రారంభోత్సవం..



### రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి



తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామం సర్వే నంబర్ 507లో ది తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో దాదాపు రెండు కోట్ల 50 లక్షల రూపా యలతో నిర్మించిన ఆధునిక గోదాములను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి టె స్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా వారు రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి గోదాములు ఎంత గానో ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు నిల్వ వేసుకున్న ధాన్యాన్ని న్యాయమైన ధరలకు అమ్ముకునే అవ కాశాలు పెరుగుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల సమస్యల పరిష్కారానికి, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరిం చారు. గత ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి అక్ర మాలు చోటు చేసుకున్నాయన్నారు.
సంఘ సభ్యుల సంక్షేమం కోసం మరిన్ని సౌకర్యాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సంజీవ్ రెడ్డి, చేపల యాదగిరి, కృష్ణరెడ్డి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, చెక్క లక్ష్మమ్మ, శీలం లక్ష్మమ్మ, సొసైటీ సీఈఓ వై. రాందాస్, గడ్డన్నారం ఎ.ఎం.సి వైస్ చైర్మన్ భాస్కర చారి, బిళ్ళకంటి శేఖర్ రెడ్డి, మంకాల దాస్, సొసైటీ సిబంది, రైతులు పాల్గొన్నారు.

## 27 నుంచి 6 వరకు గణేశ్ నవరాత్రులు

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12)
రానున్న గణేశ్ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, శాంతి యుత వాతావరణంలో జరిగేలా భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి, సం బంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సహకారం అందించాలని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ పేర్కొన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో 27 ప్రారంభమై వచ్చే నెల 6న పూర్తి కానున్న గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి, సంబంధిత శాఖల అధికారులతో కమిషనర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఇప్పటికే గ్రేటర్‌లో అధిక వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు కమిషనర్ చెప్పారు. గణేశ్ ప్రతిమల ఊరేగింపు జరిగే జాతీయ రహదారుల్లో ఏమైనా రోడ్లు దెబ్బతింటే వాటిని కూడా చేపడతామని తెలిపారు.

## అత్యాధునిక డ్రోన్ కెమెరాలు సి.సి కెమెరాలతో నిఘా

- పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా పోలింగ్ ప్రక్రియ పరిశీలన
- పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన కర్నూలు రేంజ్ డి.ఐ.జి , కడప జిల్లా ఎస్పి



నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12)
పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక నేప థ్యంలో కర్నూలు రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్ , కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ మంగళవారం పులివెందుల పట్టణంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి భద్రతా ఏర్పా ట్లను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ సెం టర్ కు అను సంధానం చేసిన అత్యాధునిక డ్రోన్ కెమెరాలు, సి.సి కెమె రాల ద్వారా ఏకకాలంలో ప్రత్యక్షంగా పర్యవేక్షిం చారు. పులి వెందుల జెడ్పిటిసి స్థానంలో తుమ్మలపల్లి, నల్లపురెడ్డి పల్లి, ఒంటిమిట్ట జెడ్పిటిసి పరిధిలోని కొత్త మాధవరం, ఒంటిమిట్టలో పోలింగ్ సరళి పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెం టర్ వీడియో వాల్ పై విజువల్స్ పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ పర్య వేక్షణకుఒంటిమిట్టలో పోలింగ్ కేంద్రాల వద్ద 24అత్యా ధునిక సి.సి కెమెరాలు, పులివెందుల పోలింగ్ కేంద్రాల వద్ద అత్యా ధునిక 15 సి.సి కెమెరాలను ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పి కె.ప్రకాష్‌బాబు ,పోలీస్‌అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## 24 నుంచి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రెండో విడత జనహిత పాదయాత్ర

హైదరాబాద్ -నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 12)
ఈ నెల 24వ తేదీన తిరిగి టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ చేపట్టిన జన హిత పాదయాత్ర రెండో విడత ప్రారంభం కానుంది. 24వ తేదీ చొప్పదండి నియోజక వర్గంలో సాయంత్రం 5 గంటలకు జనహిత పాదయాత్ర 25వ తేదీ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శ్రమదానం 10.30 గంటల నుంచి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమ్మేళనం 25వ తేదీ సాయంత్రం 5 గంటలకు వర్ధన్నపేట నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర... 26వ తేదీ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శ్రమదానం.. 10.30 గంటలకు వరంగల్ జిల్లా కార్యకర్తల సమ్మేళనం.. 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఉంటుందని తెలిపారు.

## భారీ వర్షాల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.




రంగారెడ్డి జిల్లా కలెక్టర్- నేటిప్రభాత సూర్య, (ఆగస్టు 12)
నిరంతర వర్షాల దృష్ట్యా రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందు వల్ల అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాలు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. 15 సెంటీ మీటర్ల వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు.
వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని, వారం లోగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణాలు పూర్తయిన వాటికి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, డివియేషన్ వల్ల నిలిచిపోయిన ఇండ్లకు సంబంధించి ప్రొసిడింగ్స్ ఇవ్వాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలను ఈ నెల 16లోగా సమర్పించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.
వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ - 7993103347, 040-23237416 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.
వీడియో కాన్ఫరెన్స్లో డీఆర్ఓ సంగీత, డీఆర్డీఓ పీడీ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, హౌసింగ్ పీడీ నాయక్, డీఈఓ సుశీందర్రావు, ఎస్సీ సంక్షేమ అధికారి రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం

# ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల




ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్‌లో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి. సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూా% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.

# త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్




క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పాశెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా? అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు.ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.

# చరిత్ర సృష్టించిన జూనియర్ ఏబీడీ!



సౌతాఫ్రికా యువ క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రెండో సౌతాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన రెండో టీ20లో 41 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా డెవాల్డ్ బ్రెవిస్ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో అతను న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్‌ను అధిగమించాడు. గప్టిల్ ఆస్ట్రేలియాపై 49 బంతుల్లోనే శతకం సాధించాడు. సౌతాఫ్రికా తరఫున అత్యంత వేగంగా శతకాలు నమోదు చేసిన బ్యాటర్ల జాబితాలో డెవాల్డ్ బ్రెవిస్ రెండో స్థానంలో నిలిచాడు. అతనికి కన్నా ముందు డేవిడ్ మిల్లర్ ఉన్నాడు. 2017లో బంగ్లాదేశ్‌పై అతను 35 బంతుల్లోనే శతకం సాధించాడు. డేవిడ్ మిల్లర్, డెవాల్డ్ బ్రెవిస్ తర్వాత క్వింటన్ డికాక్(43 బంతుల్లో), రిచర్డ్ లెవెల్(45 బంతుల్లో), ఫాఫ్ డుప్లెసిస్(46 బంతుల్లో) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. టీ20 ఫార్మాట్‌లో సెంచరీ బాదిన సౌతాఫ్రికా యంగెస్ట్ బ్యాటర్‌గా నిలిచాడు. అతను 22 ఏళ్ల 105 రోజుల వయసులో ఈ రికార్డ్ సాధించాడు. బ్రెవిస్ కన్నా ముందు రిచర్డ్ లెవి 24 ఏళ్ల 36 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. 2012లో న్యూజిలాండ్‌పై అతను శతకం సాధించాడు. జూనియర్ ఏబీడీగా అభిమానుల ప్రేమను పొందిన డెవాల్డ్ బ్రెవిస్.. 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆసీస్ బౌలర్లను ఊచకోత కోసాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) మాత్రమే రాణించాడు. ఆస్ట్రేలియా బౌలరర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు.



# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్


కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.

## 14న కూలీ, వార్-2 విడుదల

కూలీ, వార్ 2 సినిమాలకు తెలంగాణలో టికెట్లు రేట్లు పెంచబోతున్నట్లు సోమవారం సాయంత్రం నుంచి వార్తలు వైరలయ్యాయి. అయితే ఈ నిర్ణయంపై అటు- అభిమానులతో పాటు- మువీ లవర్స్ కూడా తీవ్రంగా తప్పుబట్టారు. డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచి ఈ దోచుకోవడం ఏంటి అని సోషల్ మీడియాలో నిర్మాతలతో పాటు- తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దీంతో టికెట్ ధరలపై నిర్మాతలు వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. సాధారణ టికెట్ ధరలకే ఈ సినిమా టికెట్‌లను అందుబాటులో ఉంచబోతున్నట్లు- సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించి అప్‌డేట్ రానుంది. మరోవైపు ఈ రెండు సినిమాల బుకింగ్స్ ఓపెన్ కాబోతున్నాయి. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న కూలీ సినిమాతో పాటు హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో రాబోతున్న వార్ 2 చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఈ రెండు డబ్బింగ్ సినిమాలకు తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లు- పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు- వార్తలు వస్తున్నాయి. కూలీ సినిమాకు తమిళనాడులో అత్యధిక టికెట్ ధర రూ.190 రూపాయలు ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో వచ్చేసరికి ఆ ధర దాదాపు రూ.450 నుంచి రూ.500 వరకు వెళుతుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా




Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.